వైసీపీ తీర్థం పుచ్చుకున్న పెండెం శివరామకృష్ణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు పెండెం శివరామకృష్ణ (సిటీ కేబుల్ శివరామకృష్ణ) వైసీపీ కండువా కప్పుకున్నారు. ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి సమక్షంలో సోమవారం వైసీపీలో చేరారు. శనివారం ఉండవల్లిలోని నివాసంలో నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన ఆయన 48 గంటలు గడవక ముందే వైసీపీలో చేరారు. కులాభిమానం కోసమే తాను మనసు మార్చుకుని వైసీపీలో చేరానని గంజి చిరంజీవి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పద్మశాలి సామాజిక వర్గం వారంతా చిరంజీవి వెంట నడవాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీలో ఇటీవల చేరిన కొందరు తిరిగి వైసీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గంజి చిరంజీవి ఈ మేరకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది.

ఏసు చెప్పిన మార్గంలో పయనించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో, పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో సోమవారం జరిగిన క్రిస్టమస్ వేడుకలలో మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాది దేవుడు, లోక రక్షకుడు ఏసుక్రీస్తు చెప్పిన మార్గంలో మనమందరం కలిసిమెలిసి జీవించాలని అన్నారు. అనతరం కేక్ కట్ చేశారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా ప్రాంగణం పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం అవుతున్న తరుణంలో సోమవారం మంగళగిరి నియోజకవర్గంలోని డాన్‌బాస్కో స్కూల్‌లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి పరిశీలించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం మంగళగిరిలో ప్రారంభమవుతుం దని తెలిపారు. నియోజవర్గంలో ఉన్న 65 సచివాలయాల నుంచి 12 క్రీడా ప్రాంగణాల్లో 45 రోజుల పాటు టీమ్‌ల వారీగా ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక కమిషనర్ నిర్మల్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, బూత్ కోఆర్డినేటర్ షేక్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

హక్కులు సాధించే వరకు ఉద్యమం ఆగదు

విశాలాంధ్ర-పొన్నూరు : తహశీల్దార్ కార్యాలయం ఎదురు అంగన్‌వాడీ కార్య కర్తలు సోమవారం 14వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. మండల సీఐటీయూ అధ్యక్షురాలు సుకన్య మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఒప్పుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పీడీ విజయలక్ష్మి, పద్మజ, సౌమ్య, మండల సీఐటీయూ కార్యదర్శి నిమ్మ కోరి రమేష్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశాన్ని అభివృద్ధి చేసుకుందాం...

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రపంచ దేశాలతో పోటీపడి మన దేశాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ పిలుపునిచ్చారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికారం కోసం ఉద్భవించిన పార్టీ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మైనార్టీల కోసం నిరంతరం పార్టీ పనిచేస్తుందని జలీల్ అన్నా రు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి భారతీయ పౌరుడికి వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను అందజేస్తామని తమ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. ఇంటి స్థలము లేని వారికి ఐదు సెంట్లు స్థలంతోపాటు రూ.5 లక్షలు గృహ నిర్మాణం కోసం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం మనమే పోరాటాలు చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారందరికీ పెట్రోల్, డీజిల్‌పై 30 శాతం సబ్సిడీ ఇవ్వాలని ఆలోచన చేస్తున్నామని జలీల్ వెల్లడించారు.

మోకాళ్ళపై అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-తాడికొండ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరాహార దీక్ష సోమవారానికి 14వ రోజుకు చేరింది. మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తాము అడుగుతున్నామని గౌంతెమ్మ కోరికలు కోరటం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మోతడకలో వాజ్‌పేయి జయంతి

విశాలాంధ్ర-తాడికొండ : మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం మోతడక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేశారు. దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ప్రధాని పదవికి వన్నెతెచ్చారని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించవలసిన బాధ్యత బీజేపీ నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ సంఘ నాయకులు షేక్ బిలాల్, బండ్లమూడి సాంబశివరావు, కంచేటి బ్రహ్మయ్య, మాదుగుల ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

మేకల ప్రసాద్ వరల్డ్ రికార్డ్ ఎంపికపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు : మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్స్‌కు సుభాంజలి కళావేదిక వ్యవస్థాపకులు, గాయకులు, ఉత్తమ ఉపాధ్యాయులు మేకల పురోషత్తమ ప్రసాద్ ఎంపిక కావడం పట్ల గుంటూరు జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయ కులు ఆయనను ఘనంగా సన్మానించారు. గత నెల 19న అమరావతి రోడ్ లోని అన్నదాన సమాజ ఆవరణలో 12 గంటలు 129 ఘంటసాల పాటలను ఆయన నిర్విరామంగా ఆలపించటం, దానికి మిరాకిల్స్ సంస్థ వారు అవార్డు ప్రకటించడం ఆనందకరమని గుంటూరు జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సాద సత్యనారాయణ, డీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వరరావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.నరసింహారావు, బీసీఈఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి వరగాని శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొలనుకొండలో జనసేన, టీడీపీ సమావేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంతో పనిచేయాలని టీడీపీ, జనసేన పార్టీల తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం కొలనుకొండలోని కళ్యాణమండపంలో టీడీపీ, జనసేన గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు, లింగా శ్రీకాంత్, ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న టీడీపీ, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో కొల్లి శేషు, బళ్ళ నాగరాజు, బొర్రా కృష్ణ వందన, గనిక అనిత, బడే కోమలి, బళ్ళ ఉమామహేశ్వరరావు, లాల్ చందు, గాదె బాలమ్మ, కంచర్ల శివపార్వతి, భూక్యా శ్రీనివాస్ నాయక్, భూక్య భూపతిరావు, నరసింహ నాయక్, మెగావత్ అయ్యప్ప నాయక్, ఆవారు అర్చన, నూతక్కి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికి క్రీస్తు దీవెనలు లభించాలి : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజలందరికి యేసుక్రీస్తు దీవెనలు లభించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో కేకు కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజని అన్నారు. కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్సనపు యాకోబు, రాజీవ్ ఆనంద్, గాడిదపాటి కోటేశ్వరావు, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సీపీఐ ఆవిర్భావ దినోత్సవ సభ జయప్రదం చేయండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 26వ తేదిన జరుపుకుంటుందని, ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటలకు గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో జరిగే ఆవిర్భావ సభను సీపీఐ శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు జయప్రదం చేయాలని ఆ పార్టీ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. స్థానిక మల్లయ్యలింగంభవన్‌లోని నగర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. బ్యాంకులను జాతీయం చేయాలని, రాజభరణాల రద్దు కోసం, జమీందారీ, జాగీద్దారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు సాగుభూమి, నివాసస్థలం అందజేసిన వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐకు ఉందని అన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తోందన్నారు. మూడు రాజధానుల పేరిట జగన్‌మోహన్ రెడ్డి ఆడుతున్న నాటకాలు, కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరిపై రాజధాని రైతులు, దళిత జేఏసీ, అమరావతి పరిరక్షణ జేఏసీలు చేస్తున్న పోరాటాల్లో, దీక్షల్లో, పాదయాత్రలలో సీపీఐ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ అంశలో, అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులకు, రైతులకు అండగా సీపీఐ అనేక పోరాటాలు సాగించిందని వివరించారు. వృద్ధులు, వితంతువులు, కళాకారులు, ట్రాన్స్‌జెండర్‌లు తదితర అన్ని రకాల సంక్షేమ పెన్షన్‌దారులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ పెంపుదల చేయాలని కోరుతూ పోరాటాలు కొనసాగిస్తుందని చెప్పారు. సమావేశంలో సీపీఐ నగర నాయకులు యశ్వంత్, నూతలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్థలంలో 'ఆడుదాం ఆంధ్రా' సిగ్గుచేటు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరంలోని బీఆర్ స్టేడియాన్ని శిథిలావస్థకు చేర్చి అభివృద్ధి పరచకుండా ఈ నెల 26న ప్రైవేట్ విద్యాసంస్థకు చెందిన స్థలంలో 'ఆడు దాం ఆంధ్ర' కార్యక్రమం ప్రారంభా నికి ముఖ్యమంత్రి గుంటూరు రావడం సిగ్గు చేటని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ కరీం, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె పవన్ తేజ విమర్శించారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ముఖ్యమంత్రి గుంటూరు పర్యటనను వ్యతిరేకిస్తూ "ఆడుదాం ఆంధ్రా సరే..ఆడటానికి ఆట స్థలం ఏది" నినాదంతో తెలుగుయువత, జనసేన, ఏఐవైఎఫ్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ యువజన సంఘాల బృందం శిథిలావస్థకు చేరిన కాసు బ్రహ్మానంద రెడ్డి స్టేడియంను పరిశీలించి ఆడియన్స్ లాంజ్‌లలో పెరిగిన జమ్మి, పిచ్చి మొక్కలను తొలగిస్తూ లోపల ఉన్న పశువులను బయటకు తొలి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను నిర్వహిస్తున్న ప్రభుత్వం ఆటలాడటానికి ఆట స్థలం మాత్రం లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి క్రీడ ప్రాంగణాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అయినా కలుగజేసుకొని వాళ్ళ పెదనాన్న పేరుతో ఉండి అనేక మంది అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను భారతదేశానికి పరిచయం చేసిన గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయమని ప్రభుత్వాన్ని కోరాలని డిమాండ్ చేశారు. షేక్ నాగుల్ మీరా బాబు, మన్నెం శ్రీనివాస్ రావు, ఈదర త్రినాద్, పఠాన్ అథావుల్లా ఖాన్ తదితరులు పాల్గున్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-గుంటూరు : మనువాద శక్తుల నుంచి ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె.జయసుధ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో మనస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల హక్కులను కాలరాసే మనుస్మృతిని బాబాసాహెబ్ దహనం చేశారని గుర్తుచేశారు. ఇప్పటికీ రాజస్థాన్ హైకోర్టు వద్ద మనువు విగ్రహం ఉండటం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్, రైతు కూలీ సంఘం నాయకులు ఎం.బ్రహ్మయ్య, న్యాయవాది పలుకూరి ప్రసాద్, గంటా ప్రభుదాస్, డి.సుధాకర్, బీసీ నాయకులు జూపూడి శ్రీనివాసరావు, ఉగ్గం సాంబశివరావు, జి.శ్రీను, జాన్ బాబు, రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.బ్రహ్మయ్య, నామతోటి ఉదయ శంకర్‌లు పాల్గొన్నారు.

ఏసు బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-గుంటూరు : ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శారదకాలనిలోని చర్చిలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. చర్చి ఫాస్టర్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరీమణులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తు మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని అన్నారు. క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమా, ఆకాశమంతటి సహనం కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో అలంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్కిసమ్ శివరాం, సునీల్, హనీఫ్, బంటి తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కెటిల్‌బెల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఛాంపియన్ షిప్‌లో ఏపీ క్రీడాకారులకు పతకాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ముంబైలో జరిగిన వరల్డ్ కెటిల్‌బెల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (డబ్ల్యూకెఎస్ఎఫ్) ఆసియా/ఓషియానియా ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఐదు ఈవెంట్లలో పాల్గొని ఐదు పతకాలు సాధించినట్లు ఆంధ్రప్రదేశ్ గిరేవోయ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పివి రాఘవ శర్మ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు బంగారు పథకాలు, రెండు రజిత పథకాలు, ఒక కాంస్య పథకాన్ని సాధించినట్లు తెలిపారు. వన్ ఆర్మీ లాంగ్ సైకిల్-24 కేజీల కెటిల్‌బెల్-30 నిమిషాలు ఆఫ్ మారథాన్ (అండర్-18 కేటగిరి) ఈవెంట్ లో ఎండి అనాస్ గోల్డ్ మెడల్ సాధించాలని, ఎండి జావీద్ అహ్మద్ వన్ ఆర్మీ లాంగ్ సైకిల్-24 కిలోల కెటిల్ బెల్-10 నిమిషాల క్లాసిక్ ఈవెంట్ లో గోల్డ్ మెడల్.. అలాగే వన్ ఆర్మీ లాంగ్ సైకిల్-24 కిలోల కెటిల్‌బెల్-30 నిమిషాలు ఆఫ్ మారథాన్ పోటీలో కాంస్య పథకం సాధించినట్లు స్పష్టం చేశారు. టు ఆర్ లాంగ్ సైకిల్-2లి16 కిలోల కెటిల్ బెల్స్ పోటీలో.. అలాగే వన్ ఆర్మీ లాంగ్ సైకిల్-16 16 కిలోల కెటిల్ బెల్ అనే రెండు ఈవెంట్లలో డాక్టర్ సిహెచ్ నీలిమ పాల్గొని రెండు రజిత పథకాలను సాధించినట్లు డాక్టర్ పివి రాఘవ శర్మ పేర్కొన్నారు. పథకాలు సాధించిన క్రీడాకారులను డాక్టర్ పివి రాఘవ శర్మ అభినందించారు.

చేనేత వర్గానికి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు కేటాయించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఏఐడబ్ల్యూఎఫ్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్, జాతీయ గౌరవాధ్యక్షులు నక్కిన చిన్న వెంకటరాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చేనేత వర్గాల జనాభా అధికంగా కలిగిన చీరాల, మంగళగిరి, వెంకటగిరి, రాజమండ్రి రూరల్, ధర్మవరం, ఎమ్మిగనూరు, పొద్దుటూరు, జమ్మలమడుగు, మదనపల్లి, ఎచ్చెర్ల, గాజువాక ప్రాంతాలలో కనీసం ఆరు అసెంబ్లీ సీట్లను ప్రతి రాజకీయ పార్టీ ఈ సీట్లలో చేనేత వర్గాల వారికి కేటాయించి ఇవ్వాలని, అలాగే రాజమండ్రి, కర్నూలు, హిందూపురం ఈ మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లో ప్రతి రాజకీయ పార్టీ చేనేత వర్గాల వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎన్ని నిర్బంధాలు సృష్టించిన సమ్మె ఆగదు

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు సృష్టించిన అంగన్‌వాడీల సమ్మె ఆగదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముజాఫర్ అహ్మద్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, టీడీపీ నరసరావుపేట ఇన్‌చార్జ్ డాక్టర్ చదల వాడ అరవింద బాబు స్పష్టం చేశారు. పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె 14వ రోజు సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తుత్తి సమావేశాలతో సమస్యలకు పరిష్కారం దొరకదని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను చర్చలకు పిలిచి వారి డిమాండ్లను అంగీకరించి న్యాయం చేయాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.హెల్డా ఫ్లోరెన్స్, శోభరాణి, విజయ్ కుమారి, విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి, నాయకులు, ఎస్‌కే సిలార్, మెటల్దా నిర్మల, మాధవి, ఇందిరా, భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత తదితరులు అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.స్వాతి, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జమ్ముల వెంకటేశులు, దాసరి వరహాలు, లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

సాగరమాత ఆలయంలో ఘనంగా క్రిస్మస్

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జున సాగర్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు జోసెఫ్ బాలసాగర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శణీయమన్నారు. మనిషి ఎలాంటి ఇబ్బందులకు లోనవుతున్నాడో ఆ ప్రభువే మానవుని రూపంలో జన్మించి ఎలా జయించాడో చక్కని ఉదాహరణగా చూపించిన వ్యక్తి క్రీస్తు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జోసెఫ్ తంబి, భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: క్రిస్మస్ సందర్భంగా వినుకొండలోని పలు చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమా లలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానా యుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆ శాంతిదూత జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. ఆ ప్రభువు యొక్క చల్లని దీవెనలు మనందరీ కుటుంబాలతో పాటు మన ప్రాంతంపై మెండుగా ఉండాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా దయామయుడైన ఏసుక్రీస్తు వారి ఆజ్ఞలు పాటిస్తున్న మంచి మనసు, దయగల వారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మండల యూత్ అధ్యక్షునిగా సతీష్ రెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల మండల వైస్సార్సీపీ యూత్ అధ్యక్షునిగా కొమ్మారెడ్డి సతీష్ రెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి సారిగా తనకు పదవిని కేటాయించిన పిన్నెల్లి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్ళేలా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసి వారిలో వైస్ ఎంపీపీ ఏరువ శౌ రెడ్డి, పల్నాడు జిల్లా జెసిఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వరరెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి మర్రెడ్డి, ఏరువ ప్రతాప్ రెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, ఏరువ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీసస్ మార్గంలో పయనించాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీసస్ చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరు ప్రయాణించి ఆరోగ్యాన్ని విజయాన్ని సాధించాలని డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ నిర్వాహకులు డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య సూచించారు. వినుకొండ మార్కాపురం రోడ్డులోని భ్రమరా టౌన్‌షిప్ ఉన్న డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్స్ బ్రాంచ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ వేడుకలకు విద్యార్థులతో కలిసి పారా వెంకట లక్ష్మయ్య హాజరయ్యారు, అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి విద్యార్థుల మధ్య సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన లక్ష్మయ్య జీసస్ ప్రపంచానికి చూపించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించి మంచి ఆరోగ్యాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలలోని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.

జనసేనలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గం శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శావల్యాపురం మండలం శానంపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి విద్యా కమిటీ చైర్మన్ ఆవుల గోపాల కృష్ణ, వైయస్సార్సీపి వార్డు సభ్యులు సిహెచ్.వెంకయ్యతో పాటు మరో 15కుటుంబాలు అధికార వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నాగశ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో మార్పు మొదలైందని అదేవిధంగా నియోజకవర్గంలో జనసేన పార్టీ బలపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణ రావు , నియోజకవర్గ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, పట్టణ అధ్యక్షుడు యూసఫ్ పఠాన్,రాజు , కామిశెట్టి కిషోర్ , చిరంజీవి తిరుమల గోపి మరియు పట్టణ, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దత్త జయంతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో ఈ నెల 26వ తేదీన దత్త జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు విరివిగా పాల్గొని దత్త జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్వామి కృపకు పాత్రులు అయ్యి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లయితే ఆశ్రమం కమిటీ వారు తెలిపార

కరుణామయుడు జీసస్

విశాలాంధ్ర-పెదకూరపాడు : క్రైస్తవులకు పవిత్రమైనా క్రిస్మస్ దినం పురస్కరించుకొని పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామంలోని బాలయేసు దేవాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో వైసీపీ ఎమ్మెల్యే శంకర్రావు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషులు పట్ల సోదరభావం, కరుణ, ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలని శత్రువులు పట్ల క్షమాగుణం వంటి సందేశాలతో మానవాళికి దారి చూపిన కరుణామయుడు జీసస్ అన్నారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గంలో పయనించాలి

విశాలాంధ్ర-రెంటచింతల : క్రీస్తు మార్గంలోనే సమాజంలో ప్రతిఒక్కరూ పయనించాలని రాజుపాలెం చర్చి ఫాదర్ పి.ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం అర్ధరాత్రి స్థానిక కానుకమాత చర్చి ఆవరణలో జరిగిన క్రిస్మస్ వేడుకలో పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఉత్సవాల సందర్భంగా చర్చిని విద్యుత్తు తోరణాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఫాదర్‌లు వైల్ మర్రెడ్డి, సందీప్ రెడ్డి, పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం కూడా లూథరన్ చర్చితో పాటు మండలంలోని అన్ని చర్చిలలో పార్ధనలు జరిగాయి.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల డిసెంబర్ 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా వాడవాడల అన్ని నియోజకవర్గ, మండల, గ్రామ శాఖలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. సోమవారం వినుకొండలోని శివయ్య భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్బంధాలు అనుభవించి అనేక త్యాగాలు చేసిందని, కూడు గూడు నీడలేని నిరుపేదల అభ్యున్నతి కోసం కార్మికుల కర్షకుల హక్కుల కోసం దేశంలో కుల మతాలకు అతీతంగా మత సామరస్యాన్ని కాపాడాలని దళిత బలహీన మైనారిటీ వర్గాల రక్షణ కోసం పోరాడింది భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలోని అన్ని గ్రామ శాఖలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఏ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకూర పాడు : సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 26వ తేదిన జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ పరిధిలోని మండల, గ్రామ శాఖలలో ఘనంగా నిర్వహిం చాలని సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీపీఐ స్వాతంత్ర్య ఉద్యమంలో నిర్బంధాలు అనుభవించి అనేక త్యాగాలు చేసిందన్నారు. అనేక పోరాటాల ద్వారా వచ్చిన స్వాతంత్ర్యం అనంతరం దేశంలో సమసమాజ నిర్మాణ స్థాపన కోసం, కూడు గూడు నీడలేని నిరుపేదల అభ్యున్నతి కోసం, కార్మిక కర్షకుల హక్కుల కోసం, దేశంలో కుల మతాలకు అతీతంగా మత సామరస్యాన్ని కాపాడాలని, దళిత బలహీన మైనారిటీ వర్గాల రక్షణ కోసం సీపీఐ పోరాడిందని గుర్తు చేశారు. వీరోచిత పోరాటాలు చేసి లక్షలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర సీపీఐకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టి.ప్రసాదు, రత్నబాబు, సిహెచ్ పానయ్య, రాజు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సేవలందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలో ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారికి ఏ రాజకీయ పార్టీలో పదవి వచ్చిన వారిని ఘనంగా సత్కరించడంతోపాటు, సేవా కార్యక్రమాలు మాత్రం అన్ని వర్గాల ప్రజలకు అందించటమే సేవా సమితి ప్రధాన లక్ష్యమని ఆర్య వైశ్య సేవా సమితి గౌరవాధ్యక్షులు జమిలి రాధాకృష్ణ మూర్తి అన్నారు. పట్టణానికి చెందిన వెలుగూరి శరత్ బాబుకు వైసీపీలో రాష్ట్ర స్థాయి పదవి రావటం అభినందనీయమన్నారు. ఆదివారం రాత్రి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో ఇటీవల వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమించిన సేవా సమితి అధ్యక్షులు వెలుగూరి శరత్ బాబుకు సేవా సమితి తరుపున ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధుసూదనరావు, 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, నాయకులు కొత్తురి విశ్వేశ్వరరావు, ఏలూరి పద్మాకరమురళి కృష్ణ, దేవరశెట్టి రవికుమార్, వెలుగూరి సుబ్బరాయిడు, చలువాది హరికుమార్, కూరపాటి విజయ శంకర్, ఎస్‌వీ రామారావు, కాపుగంటి రమణ, బచ్చు రామ సుబ్బారావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు మౌలాలి పాల్గొన్నారు.

నేడు కాశీనాయన స్వామి ఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : శ్రీ భగవాన్ కాశీనాయన స్వామి 28వ ఆరాధన మహోత్సవాలు విజయపురిసౌత్‌లోని టిజంక్షన్ సమీపంలో కాశీనాయన ఆలయం వద్ద నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త వి.రంగా స్వామి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేది ఉదయం 4 గంటలకు పంచామృతాలతో శ్రీ సమర్థసద్గురు కాశీనాయన స్వామికి అభిషేకాలు, 10 గంటలకు స్వామి వారికి హోమం, సాయంత్రం 4 గంటల నుంచి స్వామి వారి పల్లకి ఊరేగింపు, భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు స్వామి వారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

క్రిస్మస్ వేడుకల్లో జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: యెరూషలేము ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడు కలకు ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. నాయకులు, దైవజనులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: ఎన్.ఆర్.టి రోడ్డులోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్టు చర్చ్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాడు గ్యాస్ సిలిండర్ పేలి రెండు రేకులతో ఉన్న గృహాలు బాధితులు దార బోయిన శ్రీరామమూర్తి, వెంకటరావుల గృహాలు పూర్తిగా దగ్ధమైనాయి. ఈ సమాచారాన్ని గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న శివశక్తి లీలాంజన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు స్పందించి బాధితులకు నాగిరెడ్డిపల్లి గ్రామమునకు వెళ్లి బాధితులను పరామర్శించి వారికి సోమవారం ఆర్థికసహాయం, వంటసామాగ్రి, దుస్తులు, బియ్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, ఇల్లు మంజూరు చేసి త్వరగా పూర్తిచేసి ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో బాధితుల తరఫున న్యాయపోరాటం చేస్తామని తెలియజేశారు. గ్రామ నాయకులు బిజినేపల్లి బాబురావు, బనగానపల్లి నాగూర్ వలి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీసాలు మురళీకృష్ణ యాదవ్, వంకాయలపాటి పేరయ్య, గంగినేని చంద్రశేఖర్, రొడ్డా వీరాంజనేయ రెడ్డి, పల్లెపోగు బాల గురవయ్య, సోమేపల్లి బ్రహ్మయ్య, రావుల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : క్రీస్తు మార్గం అనుసరణీయమని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా జియోన్ లూథరన్ చర్చి, సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ బేతేలు టౌన్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో అనేక చోట్ల జరిగిన ప్రార్దనలలో చర్చి పాస్టర్లు కన్నాను సన్మానించారు. పట్టణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి, జె.పంగులూరు మండలాలలో సోమవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పలు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలోని 12వ వార్డులో కొమ్మినేని చెంచయ్య దశదిన కార్యక్రమానిక హాజరై చెంచయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. 11వ వార్డులో నాగసూరి ఆంజనేయప్రసాద్ ఆదివారం మృతిచెందగా సోమవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలో కుక్కపల్లి వెంకటేశ్వర్లు నిర్యాణమునకు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

మృతుని కుటుంబ సభ్యులకు హనిమిరెడ్డి సాయం

విశాలాంధ్ర-అద్దంకి: మండలంలోని తిమ్మాయ పాలెం గ్రామానికి చెందిన కురుగంటి సుబ్బా రావు సోమవారం మృతిచెందగా నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి గ్రామానికి వెళ్ళి సుబ్బారావు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వైసీపీ కార్యాలయానికి భూమిపూజ

విశాలాంధ్ర-అద్దంకి; సింగరకొండ రోడ్డు నందు నూతనంగా నిర్మించనున్న నియోజకవర్గ వైసీపీ కార్యాలయానికి సోమవారం సిద్దాంతి సుబ్బారెడ్డి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.
కార్యక్రమంలో సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాసకుమార్, వైసీపీ నాయకులు కుందుర్తి రాఘవరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

విశాలాంధ్ర-అద్దంకి ; క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. సోమవారం రహదారుల అతిథిగృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26న తిమ్మాయపాలెం జడ్‌పి ఉన్నత పాటశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. 27నుంచి జనవరి 2 వరకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు ఉంటాయన్నారు. పోటీలకు మండలం,అద్దంకి పట్టణం నుంచి 6,374 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, కోట శ్రీనివాసకుమార్, చిన్ని శ్రీమన్నారాయణ,రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో క్రిస్మస్ కాంతులు నిండాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి కుటుంబంలో క్రిస్మస్ కాంతులు నిండుగా ఉండాలని టీడీపీ సీనియర్ నాయకులు నల్లమోతువారి పాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కర్లపాలెం మండలంలోని పలు చర్చిలలో అరటి గెలలు పలహారంగా అందజేశారు. యాజలి,నల్లమోతువారిపాలెం గ్రామాలలో క్రైస్తవ సోదరులకు ఇంటింటికి వెళ్లి చీరలు,దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సాయం చేయటం అలవర్చుకోవాలన్నారు. సంక్రాంతి నెలలో గ్రామాలలో ప్రకటించిన మేరకు నివేశిన స్థలాలు ఇస్తానని హామీని ఇచ్చారు. ప్రతి కార్యక్రమాన్ని అమలు చేసి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సైనికుని వలె పనిచేసి ఆయన ముఖ్యమంత్రి కావడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మునిపల్లె చిన్న,మాడా శ్రీనివాసరావు,కంతేటి ప్రసాద్,కారుమూరి శివయ్య,బొందు సుబ్బారావు,కాశీశ్రీను కుమార్,ఖాళీ సుజాత,సురేష్ నాగయ్య కారుమూరు వెంకటేష్, కుమ్మరిగుంట పవన్ కుమార్,కారుమూరు కిషోర్,దొప్పలపూడి వెంకట అప్పారావు, కుంభ గోపి ,నాని, మర్రి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయం

విశాలాంధ్ర - యద్దన పూడి : క్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయ మని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గంలో నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని పలువురు పాస్టర్లు అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు పండుగ ఘనంగా జరుపుకున్నారు. యద్దనపూడి ఎపిఫానియా క్రీస్తు లూథరన్ దేవాలయములో క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని వాక్యము అందిస్తున్న రెవరెండ్ రిచర్డ్ క్రిస్మస్ కేక్ పంచుకొని ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా హెడ్ కానిస్టేబుల్ అన్వేష్ పదవ తరగతిలో మొదటి ర్యాంకులో పాస్ అయిన సంఘ బిడ్డలకు కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట ర్‌లు శరత్,సలగల శ్రీనివాసరావు,కే. కిషోర్, సంఘ పెద్దలు నారా యణ పాల్,గొర్రె కిరణ్,సంగీతరావు,సంపత్ విశ్వాసులు పాల్గొన్నారు.

కనుల పండువగా కావడి ఉత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక నల్ల గాంధీ బొమ్మ వద్దనున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లే శ్వర స్వామి వారి దేవస్థా నంలో కొలువై ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావడి ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కృత్తిక నక్షత్రం, వార్షికోత్సవం సందర్భంగా బాణాసంచా కాల్పులతో,మంగళ వాయిద్యాల మధ్య, సుందరంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో దేవేరులతో కలసి స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు.శివ,పార్వతులు,కాళికా మాత తదితర విచిత్ర వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కావడిలు తలపై ధరించిన మహిళలు ముందు వరుసలో నడిచారు. ఆనందోత్సాహాల మధ్య పట్టణ పురవీధులలో ఊరేగింపు సాగింది.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - బాపట్ల : సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26వ తేదీన నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ పిలుపునిచ్చారు.బాపట్లలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో డిసెంబర్ 26 తేదీన సీపీఐ ఆవిర్భవించిందన్నారు.అప్పటినుండి భారత స్వాతంత్ర పోరాటంతో పాటుగా,కార్మిక ఉద్యమాలు, రైతాంగ ఉద్యమాలు, వ్యవసాయ కార్మికుల ఉద్యమాలుతో పాటుగా బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచి అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందన్నారు.కార్మికులకు కార్మిక చట్టాలు సాధించడంతోపాటుగా,వారి హక్కుల పరిరక్షణ కోసం, వ్యవసాయ కార్మికుల కూలీ రేట్లు పెంపు కోసం,పేదలకు భూ పంపిణీ కోసం,విద్యార్థుల హక్కుల కోసం,యువజనుల భవిష్యత్తు కోసం,స్త్రీల రక్షణ చట్టాల కోసం,భుక్తి కోసం,భూమి కోసం అనేక పోరాటాలు సాగించిన పార్టీ సీపీఐ అన్నారు.అటువంటి సిపిఐ 98 వసంతాలు పూర్తిచేసుకుని 99వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు.ఈ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని శాఖలు ఉన్న ప్రాంతాలలో ఎర్రజెండాలు ఎగురువేయాలని,గ్రూప్ మీటింగ్లో పెట్టి పార్టీ విశిష్టత ప్రజలకు తెలపాలని,సభలు సమావేశాలు నిర్వహించి పార్టీని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాంను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని కోరారు.

క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

విశాలాంధ్ర - మార్టూరు : క్రిస్మస్ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు.సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు ప్రాంతాలకు చెందిన పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఎమ్మెల్యే ఏలూరికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మార్టూరులోని విజయనగర్ కాలనీలో శాంతి నిలయం, ఏఎఫ్‌సిఎల్,సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్, దైవ స్వరూపి సహవాసి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చర్చిలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు,దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.సత్యం,సహనం,సేవా మార్గం,ప్రేమతోనే సమాజంలో మార్పులు సాధ్యమని క్రీస్తు చూపించిన మార్గంలో నడిచినపుడే ప్రశాంతమైన జీవనం సాకారమవుతుందన్నారు.బైబిల్లో ప్రతి పేజీలో ప్రతి వాక్యంలో మనిషి ఎలా జీవించాలనే సమాధానం దానిలో ఉందన్నారు. ప్రతి సంఘర్షణకు బైబుల్లో సమాధానం ఉందన్నారు.ఈ క్రిస్మస్ వేడుకలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో చెరగని చిరునవ్వులు నింపాలని ఆకాంక్షించారు.జగన్ అరాచకానికి కొత్త సంవత్సరంలో విముక్తి తధ్యమన్నారు. యువత సేవా మార్గంలో నడిచినపుడే సమాజంలో ప్రశాంతమైన వాతావరణం సాకారమవుతుందని ఎమ్మెల్యే ఏలూరి అభిలషించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు : క్రిస్మస్ వేడుకలు కొల్లూరు మండలపరిధిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆదివారం క్రిస్మస్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రైస్తవ మతస్తులు ప్రార్థనా మందిరాలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలతో మునిగితేలారు. మండల కేంద్రం కొల్లూరులోని లూధరన్ చర్చి, బాప్టిస్టు చర్చి, సాల్వేషన్ ఆర్మి చర్చి పాస్టర్‌లు క్రిస్మస్‌ను పునస్కరించుకుని శాంతి, దైవ సందేశాలను అందజేశారు.

విశాలాంధ్ర-అద్దంకి ; క్రీస్తు జననం మానవాళికి శుభ సమయం అని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పసుమర్తివారిపాలెం తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సహనం,క్షమాగుణాలు ఎంత గొప్పవో చెప్పేందుకు తన రక్తం చిందించిన క్రీస్తు జన్మదినం పవిత్రమని కొనియాడారు.

విశ్వకర్మ కౌశల్ యోజనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ,ఈఓపీఆర్ అండ్ ఆర్‌డీ బండారు మురళీ బాపూజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకం సాంప్రదాయక చేతివృత్తుల వారికి ఎంతో ఉపయోగకరమైనదన్నారు . ఈ పథకం ద్వారా ఆధునిక సాంకేతికతను చేతి వృత్తులలో ఉపయోగించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం చేతి వృత్తిదారుల జీవన ప్రవృత్తికి దిక్సూచి వంటిదన్నారు.వివిధ చేతి వృత్తుల వారికి శిక్షణను అందించి,వారి ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం ఈ పథకం ద్వారా సాధ్యపడుతుందన్నారు.అనంతరం కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్ పేయి జయంతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని దేవాంగపురి పంచాయితీ పరిధిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భాజపా బాపట్ల పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అణు పరీక్షలు నిర్వహించి, స్వర్ణ చతుర్భుజి ద్వారా జాతీయ రహదారులను విస్తరించి,భారత దేశం ఆర్థిక అభివృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారన్నారు.రాజకీయాలలో ఉన్నత విలువల సాధనకై కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో నాసిన మణి కుమార్, కె.ఎస్ వెంకటేశ్వర రావు, భాజపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చర్చిలలో స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆదేశానుసారం పట్టణంలోని,పేరాలలలోని చర్చిలలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీస్తు చూపిన సహనం, కరుణ,ప్రేమ మార్గాలు అందరికీ ఆచరణీయమన్నారు.ఈ కార్యక్ర మంలో కౌతరపు జనార్దన్‌రావు,మద్దిన వెంకటేశ్వరరావు,పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, సరాల తిరుపతిరాయుడు,తేలప్రోలు నాగేశ్వరరావు, లావేటి శ్రీనివాస్ తేజ,కాగిత మంగపతి,రోశయ్య,దుడ్డు హరి ప్రసాద్,దుడ్డు జయరాం, కొమ్ము మహేంద్ర, డొక్క ప్రదీప్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - మార్టూరు : క్రిస్మస్ వేడుకలను మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు.చర్చిలు విద్యుత్ వెలుగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కేకు కటింగ్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఫాస్టర్‌లు క్రిస్మస్ పర్వదిన ప్రత్యేకతను తెలియజేస్తూ,యేసు క్రీస్తు మార్గం అనుసరణీయమని, క్రీస్తు బోధనలను పాటిస్తూ మానవుల పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

'మన్‌వండి' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర -ఒంగోలు: డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ రచించిన "మట్టిబండి" దీర్ఘకవితను డాక్టర్ గాలి గుణశేఖర్ "మన్ వండి" పేరుతో తమిళంలోనికి అనువదించగా, దానిని తిరుపతి సి.పి.ఐ. కార్యక్రమంలో పంచసహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ సోమవారం ఆవిష్కరించారు.ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు నిర్వహిస్తున్న "విశ్వశ్రీ సాహితీ సమాఖ్య" ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దామోదరనాయుడు అధ్యక్షత వహించిన ఈసభలో అవధాని ఆముదాల మురళి 'మట్టిబండి' గురించి, ఆచార్య మేడిపల్లి రవికుమార్ మట్టిబండి పై సమీక్షల పుస్తకం 'వరదగుడి'గురించి ప్రసంగించగా అనువాదకులు డాక్టర్ గుణశేఖర్ తమిళ 'మన్ వండి'ని పరిచయం చేశారు.. తేళ్ళ అరుణ పుస్తకాలను ప్రస్తుతించగా, డాక్టర్ నూనె అంకమ్మరావు ఆదినారాయణను, డాక్టర్ బీరం సుందరరావు గుణశేఖర్ ను సభకు పరిచయం చేశారు. సభలో ఆచార్య సర్వోత్తమరావు, ఆచార్య కె.దామోదరనాయుడు, ఆచార్య దావులూరి కృష్ణకుమారి, నాదెండ్ల శ్రీమన్నారాయణ, గంగి సుహాసిని,గంగిశెట్టి శివకుమార్,రమణ, వేంకన్నరావు, మస్తానమ్మ, కృష్ణవేణి,కరణం విమల,సాకం నాగరాజు, ఏనుగు అంకమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు ప్రాంత వాసులు హైదరాబాదులోని ఎల్బీనగర్ వనస్థలిపురం చింతలకుంటలో నూతనంగా ప్రారంభించిన జాతర అరేబియన్ మండి రెస్టారెంట్‌ను ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. రెస్టారెంట్ నిర్వాహకులు మానం మల్లికార్జునరావు, కిరణ్, రాజా, రోశయ్య మేకపాటిని, దారపనేనిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ కనిగిరి, ఉదయగిరి ప్రాంతం వాసులు దేశవ్యాప్తంగా వాణిజ్యపరంగా వివిధ వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో సఫలీకృతులవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య ,పంగా నాగేంద్రం, పారా జనార్ధన్, శివరామకృష్ణ, సురేష్, రవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ఆరాధనల్లో పాల్గొన్న ఎస్‌కె సైదా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన కోనుకునిమిట్ల గొట్ల గట్టు గరిమినపెంట నాయుడుపేట కాట్రగుంట గాజులపల్లి బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఎస్‌కే సైదా ఆయా గ్రామాల్లోని చర్చిలలో జరిగిన క్రిస్మస్ ఆరాధనలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లకు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఏసుప్రభు మన లందరినీ కాచి కాపాడాలని కోరారు పాస్టర్ నిశనం ఇమ్మానుయేల్, పాస్టర్లు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

మోడీ, జగన్ ప్రభుత్వాల మనువాదంపై పోరాడాలి

విశాలాంధ్ర-ఒంగోలు: మోడీ, జగన్ ప్రభుత్వాల మనువాదంపై పోరాడాలని దళితులకు దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఒంగోలులో ఎబిఎన్ కాలేజీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దమనుస్మృతి దహనం చేశారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25వ తేదీన అంబేద్కర్ మహద్‌చెరువు పోరాటంలో అంటరాని కులాలకు మంచినీటి హక్కును నిరాకరించినందుకు నిరసనగా మనుస్మృతి దహనం చేశారు. వేలాది ఏళ్ళుగా మానవ హక్కులకు నోచుకోని శూద్రులైన కమ్మ, రెడ్డి, కాపు కులాలతో పాటు దళితులకు, మహిళలకు మానవ హక్కులు కల్పించింది అంబేద్కరేనన్నారు. రైల్వేస్టేషన్లు, ఎయిర్ పోర్టులను కూడా అదానీ ప్రైవేట్ పరం చేయడం మోడీ మనువాద పాలనకు మరో రూపమన్నారు. దళితులకు మేనమామ అని చెప్పుకుంటూ ఓట్లు వేయించుకున్న జగన్ 27 దళితుల సంక్షేమ పథకాలకు పంగనామాలు పెట్టారన్నారు. నాలుగున్నర ఏళ్ళపాలనలో ఒక్క రూపాయి సబ్సిడీ రుణం కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కాకుమాను రవి, తానికొండ ఆనంద్, దారా అంజయ్య, పాలేటి శ్రీనివాసరావు, దేవరపల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

చెంచయ్య వర్ధంతికి మాగుంట

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని కందుకూరు మాజీ శాసనసభ్యుడు పోతల రామారావు తండ్రి పోతుల చెంచయ్య వర్ధంతి సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి హాజరై స్వర్గీయ పోతుల చెంచయ్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తాతపూడి దేవ సహాయం ఆయన సతీమణి వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు క్రిస్మస్ వేడుకలు పాస్టర్ జోసెఫ్ సిద్ధార్థ కేకును కట్ చేసి ఏసు నామమున ప్రతి బిడ్డకు ఆశీస్సులు కలగాలని దేవదేవుడైన యేసు ప్రభువు అందరూ ఆచరించాలని కోరారు. ఈ క్రమంలో విజయవాడ, కనిగిరి, తన సొంత గ్రామమైన గోకులం నందు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంపతులు రామణ మహాలక్ష్మమ్మ, తిరుపతి రెడ్డి, నాగూర్ యాదవ్ సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, దాదా సోమయ్య, వెంకట్రామయ్య, శేఖర్‌రెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురం నియోజకవర్గ మాజీశాసనసభ్యులు, టిడిపిఇన్చార్జికందులనారాయణరెడ్డి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిలలో ని భక్తుల కోరిక మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన తర్లు పాడు లో ని చర్చిలలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే దేశవ్యాప్తంగా క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు కనుల పండుగగా చేసుకుంటారని అన్నారు క్రిస్మస్ అంటేనేప్రేమ, దయ,త్యాగం, కరుణ, ఆత్మాభిమానం, స్నేహబంధం, పవిత్ర బంధం, రక్తసంబంధం లాంటి అనుబంధాలకు ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించాలని దేవుని ప్రార్థించుకుంటామన్నారు. ఆపదలో ఉన్న వారందరినీ రక్షించడమే పరిశుద్ధుడైన యేసుక్రీస్తు యొక్క పరమార్థం అన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విజయ్ కుమార్, కే రవికుమార్లు పాల్గొని వారితోపాటు చిన్నారులకు కేక్ తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుకంచర్ల కాశయ్య, ఉడుముల చిన్నపరెడ్డి, పి గోపీనాథ్ చౌదరి, కుందూరు కాశిరెడ్డి, టి వెంకటేశ్వర రెడ్డి, శేఖరరెడ్డి, వెంకటేశ్వర్లు, పి.జాన్ బనియన్, లెజెండ్, రాజేంద్రప్రసాద్, అనిల్,వి నాగేంద్ర, బెనర్జీ, డేవిడ్, గౌతకట్ల సుబ్బయ్య, ఎం వెంకట్, చిన్న కాశిరెడ్డి, ఈర్ల వెంకటయ్య, కె కాశీశ్వరరెడ్డి, వి వెంకటరెడ్డి, వై వెంకట రెడ్డి. ఎస్కే ఖాసీం వలీ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ దేవాలయానికి భూమిపూజ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలకేంద్రమైన పుల్లలచెరువు సమీపంలోని చిన్న కండ్లేరు రిజర్వాయర్ వద్ద నూతనంగా ప్రారంభించనున్న గంగమ్మ అమ్మవారి దేవాలయానికి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో సోమవారం భూమి పూజ నిర్వహించారు.గణపతిపూజ,నవగ్రహపూజ,గంగమ్మ అమ్మవారికి గ్రామ పౌరోహితులు కాసులనాటి ఉమామహేశ్వర శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించారు.గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు.దేవాలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు.

పేదలకు నివాస స్థలాలు అందే వరకు ఉద్యమం

విశాలాంధ్ర-మార్కాపురం : పేదలకు నివాస స్థలాల పట్టాలు అందే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో పేదలకు నివాస స్థలాలు కోరుతూ ప్రభుత్వ స్థలంలో జెండాలు పాతిన విషయం తెలిసిందే. జావిద్ అన్వర్, పార్టీ నాయకులు గాలి వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు ఆదివారం చదును చేసిన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నివాస స్థలాలు కోరుతూ పేదలు అనేక దశాబ్దాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలక వర్గం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దూదేకుల కాశీము, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం చైర్మన్ కాలే మస్తాన్, ఎస్ కె ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు, సతప్రవర్తనతో మెలగాలి

విశాలాంధ్ర-మార్కాపురం : యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ జమాఅతె ఇస్లామి హింద్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్త తొమ్మిదవ ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలలో భాగంగా ప్రకాశం జిల్లా సెమీ ఫైనల్ కార్యక్రమం పట్టణంలోని చిన్న మసీదు ఆవరణలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థి, విద్యార్థినులు పాల్గొనగా మొదటి బహుమతులు ముసాబ్ అలీ ఖాన్,షుఐబ్ అలీ ఖాన్,ఆఫియా,సాఖిబ్ ఖాన్ లతో పాటు 30 మంది విజేతలకు ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్, జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు అష్రఫ్ అలీ బహుమతులు అందజేసారు. వారు మాట్లాడుతూ ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలు చిన్న పిల్లల్లో బాల్యం నుండే ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి ఇదొక సువర్ణ అవకాశమని, చిన్న వయసు నుండే ఖుర్‌ఆన్‌తో సంబంధం ఏర్పరిస్తే భవిష్యత్తులో ఒక గొప్ప ధార్మిక సమాజం ఉనికిలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కేవలం ముస్లిం సమాజం కొరకు మాత్రమే కాదనీ యావత్ మానవాళి కోసం దివ్య ఖుర్‌ఆన్ అవతరించిందని తెయజేశారు. న్యాయ నిర్ణేతలుగా హాఫిజ్ సాదిక్,హాఫీజ్ ఇస్మాయిల్,హాఫీజ్ అయ్యుబ్,మౌల్వీ అమీన్ ఉమ్రీ,హాఫిజ్ షబ్బీర్,జి ఐ హెచ్ పట్టణ అధ్యక్షులు సికిందర్ బాష, ఎస్ ఐ ఓ నాయకులు ఖాలిద్ , ఐ వై యమ్ నాయకులు ఇస్మాయిల్, తలహా, మొహమ్మద్ ఖాన్, జహీర్ రాజ్, న్యామతుల్లా,ఖాసింబాష సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాళ్లపల్లెలో మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆర్‌పిఎల్ స్టార్ క్రికెట్ టోర్నమెంట్ వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గ స్థాయిలో ఆదివారం సర్పంచ్ గోన సుదర్శన్ రాళ్లపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ భారీ ఎత్తున ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారని, పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈనెల 25నుండి 30వ తేదీ వరకు క్రికెట్ నిర్వహణ జరుగుతుందని గెలుపొందిన వారికి బహు మతులు అందజేస్తారని, ఆహ్వానించువారు రాళ్లపల్లి యూత్ ఫోర్స్ నిర్వహణ గోనా బ్రదర్స్ భోజనం జే బెన్నయ, ఎబ్రాబాబు కల్పిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : క్రిస్మస్ అనగా క్రీస్తు ఆరాధన అని స్థానిక ఆర్సిఎం చర్చి ఫాదర్ జాన్ అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రహదారిలో గల ఆర్సిఎం చర్చి నందు క్రిస్మస్ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ చర్చి ఫాదర్ జాన్ సందేశం ఇస్తూ మానవుల పాప పరిహారార్థమై యేసుక్రీస్తు ఈ లోకంలో మానవునిగా జన్మించారన్నారు. జాలి ,దయ, కరుణ ,ప్రేమ పొరుగు వారిపై చూపించాలని క్రీస్తు అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు అఖిల ,పీటర్ ఫీలో శిరీషలు ఉపదేశి జయన్న గుడి పెద్దలు కతోలికులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని బాప్టిస్ట్,అర్సియం,పెంతుకొస్త్,హెబ్రోను, షారోన్ ప్రార్థన మందిరాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండి క్రైస్తవ సోదరులు సోదరీమణులు భక్తి శ్రద్ధలతో దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో,బంధువులతో సంతోషంగా గడిపారు. ఒకరితో ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని కెకు తినిపించుకున్నరు. ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్ట్ పాస్టర్ రెవరెండ్ నాని జాన్ పాస్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమా, జాలి, కరుణ కలిగి జీవించాలని అన్నారు. మానవాళిని రక్షించుటకై యేసు క్రీస్తు మానవ రూపంలో పశువుల పాకలో జన్మించాడని వివరించారు.చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎదురు రాళ్లపాడు గొట్లగట్టు పెదారికట్ల చిన్నారి కట్ల సిద్ధవరం తువ్వపాడు నాగరాజు కుంట తదితర గ్రామాల్లో నీ చర్చిలలో ఆ సంఘాల పాస్టర్లు క్రిస్మస్ ఆరాధనలు నిర్వహించారు క్రీస్తు పుట్టుకను గురించి క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు మహిళలు ప్రత్యేక పాటలు పాడారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంకాపరులు క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బేస్తవారిపేట : క్రిస్మస్ వేడుకలను మండలంలోని క్రిస్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలన్నీ విద్యుత్ వెలుగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేకు కటింగ్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక ఏబీఎం చర్చిలో సెక్రటరీ డాక్టర్ సీహెచ్ జోబ్ పాల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ ప్రదీప్ భక్తులకు క్రిస్మస్ పర్వదిన ప్రత్యేకతను తెలియజేస్తూ, యేసు క్రీస్తు మార్గం అనుసరణీయమని, క్రీస్తు బోధనలను పాటిస్తూ మానవుల పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో క్రీస్తు భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఏసుక్రీస్తు చూపిన మార్గంలో భక్తులను నడియాడాలని ఫాదర్ జోసెఫ్ సిద్ధార్థ భక్తులకు సూచించారు. ఆదివారం మండలంలోని విముక్తి బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు వైన ఏసుక్రీస్తు సూచించిన మార్గంలో యేసు ప్రేమికులు నడిచి ఆయన మార్గాన్ని అనుసరించాలని దయా ప్రేమ కృప ప్రతి ఒక్కరి మనసులో నిండి ఉండాలని ఆయన మార్గమే నేటి సమాజానికి శరణమని అన్నారు అనంతరం కేక్ కట్ చేసి ప్రియమైన పంచి వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు బక్క కిషోర్ ఏసుక్రీస్తు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దారవీడు : మానవులను పాప విముక్తులను చేయడానికి మానవ అవతారంలో జన్మించిన ఏసుక్రీస్తును ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని సుంకేసుల ఏబీఎస్ చర్చి సంఘ కాపరి పొట్టపాటి సలోమానురాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పశువులతొట్టిలో ఉన్న బాల యేసును చూసిన జ్ఞానులు సాష్టాంగ నమస్కారం చేసి బహుమతులు అందజేసిన విధంగా ప్రతి క్రైస్తవ విశ్వాసి ప్రభువు పట్ల భక్తి ప్రవత్తులు కలిగి ఉండాలని, ఆత్మతో, సత్యంతో దేవుని ఆరాధించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాస్టర్ సలోమాన్ మాట్లాడారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని పలు చర్చిలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. చర్చ్ సంఘకాపరి పాస్టర్ బి.అగస్టీన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన ఘనంగా దేవునికి మహిమకరంగా జరిగింది. జన్మించిన యేసు సర్వాధికారి, సర్వ పాపముల పరిహారి అని మరియు సకల జనులకు సహకారి అని క్రైస్ట్ సంఘకాపరి దైవజనులు బి.అగస్టీన్ వాక్య సందేశం అందించి, క్రిస్మస్ ఆరాధనకి విచ్చేసిన విశ్వాసుల నిమిత్తం ప్రార్థించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దోర్నాల ప్రభుత్వ వైద్యశాల సూపరెంటెంట్ డాక్టర్ పి భాస్కర్ కుమార్ చేతుల మీదుగా క్రీస్తుసైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బుట్టి. పాల్ స్పర్జన్ క్రిస్మస్ కేక్ కట్ చేయించి 40మందికి నూతన వస్త్రములు బహుకరించారు.